రాగం: బేహాగ్

తాళం: ఆది

తెరవకుబతివైతివి గాక
గజిసించిన గడుఘనమా నీవు

1. చూచినవెల్లా నొంపుముత్యములు
పూచినపువ్వులె పున్నములు
లాచినవెల్లా లాగవేగములు
ఈచెలి సొబగులకెదురా నీవు

2. పలికినవెల్లా బసనివజ్రములు
నిలువున దురుమే నీలములు
కలిగినపులకలె కనకపుమొలకలు
జలజలోచనకు సరియా నీవు

౩. కౌగిటివెల్లా గంతునిరచనలు
మూగినరతి నిను ముంచెనిదె
చేగల చిగురుల శ్రీవేంకటపతి
వీగేటిరమణికి వింతా నీవు